# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 10, ఏప్రిల్ 2023 8 పేజీలు


అడెల్లి పోచమ్మను దర్శించుకున్న

## నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి



8లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 33

సహర్

ఉ॥ 04 : 37



## గుండెపోటుకు సిపిఆర్

# శ్రీరామరక్ష

2లో...

- అత్యవసర సమయంలో అందించే సిపిఆర్ పై శిక్షణ
- పోలీసు సిబ్బంది సంక్షేమమే మా ప్రథమ ప్రాధాన్యత,
- డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్



## బిజేపి, బిఆర్ఎస్

# దొందూ దొందే



- ఓపెన్ కాస్టులు ఎవరికోసం? ఎందుకోసం?
- 60,000 ఉద్యోగాలను ఎందుకు తీసేసారు
- ప్రశ్నించే హక్కు మాకుంది సమాధానం చెప్పే సత్తా మీకుందా
- కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు చేయడం కాదు ఓసీలను ఎందుకు ఆపడం లేదు
- భట్టి విక్రమార్క

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

మండుటెండలో కూడా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కొనసాగుతుంది. ఆదివారం రోజున దుబ్బపల్లి నుండి మొదలైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర రామారావు పేట, సింగపూర్, తాళ్లపల్లి మీదుగా సాగింది.

2వ పేజిలో

## ఫలంలో....

రంజాన్ మాసంలో ప్రత్యేకం

# పోషకాలు పుష్కలం

2లో...



**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :** ఇఫ్తార్ దీక్ష విరమణకు ముస్లీంలు ఎక్కువగా ఇష్టపడే పోషకాల ఫలాలకు రంజాన్ మాసం వచ్చిందంటే భలే గిరాకీ ఉంటుంది. ఎందుకంటే వాటిలో పోషకాలు ఎక్కువగా ఉండడమే కారణమని, సుమారు 14 గంటల పాటు ఉపవాసం ఉండి సాయంత్రం దీక్ష విరమణలో పోషకాలు అధికంగా ఉండే ఫలాలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు పేర్కొంటున్నారు. తాజా పండ్లతో పాటు డ్రై ఫ్రూట్స్ తీసుకోవాలని సూచిస్తున్నారు.

## పండుగలు ప్రశాంత

# వాతావరణంలో జరుపుకోవాలి

2లో...



... మైనార్టీ పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఇఫ్తార్ విందు

**ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :** పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పి కె. సురేష్‌కుబార్ ఐపీఎస్ తెలిపారు.

జిల్లా ఎస్పి సురేష్‌కుమార్

# దాహార్తి తీర్చండి..!

- అడుగంటిన భూగర్భజలాలు
- నీరు లేక పశువులు విల.. విల..



8లో...

**బోథ్, ప్రభాతవార్త:**

గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ముందుగానే పలు గ్రామాలలో చెరువులు, బావులు, కాల్వలు అడుగంటిపోయాయి. ప్రతి సంవత్సరం మే ఆఖరి వరకు ఎక్కడ నీటి కొరత ఏర్పడలేదు. ఇప్పుడు కాస్త ముందుగానే నీటి కొరత ఏర్పడనుంది.

# బిజేపి, బిఆర్ఎస్ దొందూ దొందే

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఓపెన్ కాస్ట్‌లను స్వయంగా పరిశీలిస్తూ, ఇంజనీర్లతో మాట్లాడుతూ అందులో పని చేసే వర్కర్లతో మాట్లాడుతూ, అక్కడ ప్రజల యొక్క సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. భారతీయ జనతా పార్టీ బిఆర్ఎస్ దొందూ దొందేనని ఒకరిపై ఒకరు బురద చల్లుకోవడం తప్ప ప్రజల సమస్యలపైన





స్పందించడం లేదని ఒకరినొకరు నీవు దొంగ అంటే నీవు దొంగ అని వాదులాడుకోవడం తప్ప తెలంగాణకు ఒరిగిందేమి లేదు భారస ఓసిపిలను ఎందుకు ఆపడం లేదు, పనిచేసే 60వేల ఉద్యోగులను ఎందుకు తీసివేశారు. ప్రజల కడుపు కొడుతున్నారు. ప్రశ్నించే హక్కు మాకుంది? సమాధానం చెప్పే సత్తామీకుందా? ఓసిలు వస్తే ఇక్కడ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని నమ్మబలికి, ఇప్పుడు మొండి చేయి చూపిస్తున్నారు. ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉండేది ఒకప్పుడు ఇప్పుడు చూస్తే మట్టి కుప్పలతో, బొందల గడ్డలను తలపిస్తుంది దీనికి పరిష్కారం కేసిఆర్ ప్రభుత్వం మోడి ప్రభుత్వం చూపించాలి. ఇది వదిలేసి అధికార దాహంతో, ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ, ప్రజల యొక్క సమస్యలను పక్కతోదారి పట్టిస్తున్నారు. ప్రజలు అమాయకులు అనుకుంటున్నారేమే ఈ సారి తప్పకుండా ఓటుకున్న సత్తా ఏంటో నిరూపిస్తారని భట్టి వ్యాఖ్యానించారు.

**--ఎన్నికలు రాగానే ప్రజా సమస్యలు గుర్తుకు వస్తున్నాయా..**

ఎన్నికల దగ్గర పడుతున్న కొద్ది హడావిడిగా అనేక పనులకు శంకుస్థాపనలు చేస్తూ, నాణ్యతలేని పనులు చేస్తూ, ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. నాలుగున్నర సంవత్సరాలు గుర్తుకురాని ప్రజలు, ఎన్నికల సమయం రాగానే దేవుళ్లలా కనిపిస్తున్నారా? ఆ తర్వాత వారి అవసరం లేదా? సమస్యలు చెప్పుకోవడానికి చెప్పులు అరిగేలా మీ గుమ్మం ముందుకు వస్తే వారిని చీపురు పుల్లలా తీసేసి, మీరు ఎన్నికల సమయం రాగానే ఎలా దేవుళ్ల అవుతారు. మనీకి మద్యానికి బానిసలను చేస్తూ యువతను నిర్వీర్యం చేస్తున్నారు. రోజుకు ఎన్ని కేసులు అమ్మాలి, ఎంత ఆదాయాన్ని గడించాలని చూస్తున్నారు తప్ప, ప్రజల జీవితాలు ఏమైపోతాయన్న ఆలోచన ఎవరికి లేదు. వచ్చే ఎన్నికల్లో వచ్చేది మా పార్టీయే, ప్రజల కష్టాలను తీర్చేది మా పార్టీయే, అని ధీమాతో ప్రజల్లో ఓటర్లలో ధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగుతుంది.

# గుండెపోటుకు సిపిఆర్ శ్రీరామరక్ష

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ఆదివారం రోజున రామగుండం పోలీసన కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు మంచిర్యాల జోన్ మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో సబ్ డివిజన్ సిబ్బందికి(సిపిఆర్, ఏఈడి) శిక్షణ, హెల్త్ క్యాంపును మెడిలైఫ్ హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది కార్డియోపల్మనరీ రిసెసిటేషన్, ఆటోమేటిక్ ఎక్స్టర్నల్ డిఫిబ్రిలేటర్(సిపిఆర్, ఏఈడి) వచ్చినప్పుడు, యాక్సిడెంట్ జరిగినప్పుడు మనం చేయాల్సిన సపోర్ట్, ప్రథమ చికిత్స పై పోలీస్ వారికి అవగాహన సదస్సు, శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ మాట్లాడుతూ ఎవరైనా గుండెపోటు, మూర్ఛ, పాముకాటుకు, విద్యుదాఘాతం, ప్రమాదమునకు గురైనప్పుడు ఆ అత్యవసర సమయంలో మనము అందించే సిపిఆర్ ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడగలం అని అన్నారు. ఎక్కువగా ప్రమాదాలకు గురైన వెంటనే గాయపడ్డ వారికి మానసిక ధైర్యం కల్పించడం కోసం మనం సపోర్ట్‌గా వుంటూ ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్ కు సమాచారం అందించాలని అడిషనల్ డీసీపీ సిబ్బందికి తెలిపారు. పోలీసు సిబ్బంది సంక్షేమమే మా ప్రథమ ప్రాధాన్యత అని, ఉచిత వైద్య శిబిరాలను



పోలీసు సిబ్బంది ఉపయోగించుకొని బ్లడ్ షుగర్, బిపి, ఈసిజి, పిఎఫ్‌టి, టుడి ఇకో అల్ట్రాసౌండ్, ద్వారా పరీక్షలు సిబ్బంది చేపించుకోవడం జరిగింది. పోలీసులు రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు ప్రతిరోజు ఎన్నో ఆటంకాలు ఎదు ర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటు న్నారని, ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే గొప్ప సంపద అని సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యుల సలహాలను పాటించాలని సిబ్బందిని డీసీపీ ఆదేశించారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి (కార్డిలోజిస్టు కారెక్టర్) మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఏమి చేయాలో చాలామందికి తెలియదని ఆ గోల్డెన్ అవర్‌లో హార్ట్ ఎటాక్ గురైన వారికి సిపిఆర్ ఎంతో ఉపయోగపడుతుంది హార్ట్ ఎటాక్ వచ్చిన సమయంలో సదరు వ్యక్తికి మనం ఇచ్చే ధైర్యం డాక్టర్లు ఎటాక్ వచ్చిన సమయంలో ఎలాంటి చికిత్స అందించి క్షతగాత్రులను కాపాడాలో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి కార్డిలోజిస్టు హైదరాబాద్ మెడిలైఫ్ హాస్పిటల్ డాక్టర్స్ చేతన్ చౌహాన్, కుమార స్వామి, శ్రీనివాస్‌లు మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ రాజు, మంచిర్యాల రూరల్ సీఐ సంజీవ్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, సబ్ డివిజన్ ఎస్ఐలు, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

# యేసు క్రీస్తు పునరుద్ధరణ ఈస్టర్ పండుగ వేడుకలు

**-ముగిసిన ఉపవాసాల ప్రార్థనలు**

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త

దండేపల్లి మండలంలోని నెల్కి వెంకటాపూర్ గ్రామం స్థానిక సియస్ఐ చర్చి గురువులు రెవ. యస్ వరప్రసాద్‌రావు ఆధ్వర్యంలో క్రీస్తు పునరుద్ధరణ ఈస్టర్ వేడుకలు క్రైస్తవులు ఆరాధించే యేసు క్రీస్తు చనిపోయి మూడవ రోజున తిరిగి లేచిన రోజుగా గుర్తుగా ఈ పండుగ ఆచరిస్తారు. బస్మ బుధవారం నుండి నలువది రోజులు శ్రమల దినాలుగా పిలుచుకుంటూ ఈస్టర్ వరకు ఉపవాసం ఉండటం ఈ నలభై రోజులు



రోజు చర్చిలో ఉపవాసం ప్రార్థనలతో యేసుని మహిమ పరచడం దీని విశిష్టత అయితే ఆ ఉపవాసాలు నేటితో ముగిసాయి. ఇట్టి ఆరాధనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఫలంలో పోషకాలు పుష్కలం

**... రోజా విరమణలో పోషకాల ఫలాలు వినియోగం**

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి : శక్తినిచ్చే ఎండు ఫలం...**

ఎండుఫలాలు మంచి శక్తినిస్తాయి, సౌదీలో ఎండు ఫలాలు అధికంగా అభిస్తాయి. మహ్మద్ ప్రవక్త దీక్ష విరమణ కోసం ఎండుఫలాలైన ఖర్జూర, కాజు,బాదం, పిస్తా,అక్రోట్‌లను అధికంగా తినేవారని చరిత్రచెబుతోంది. ఈ ఎండు ఫలాల్లో అధిక పోషకాలు ఉంటాయి. దీంతో ముస్లీంలు రోజా విరమణ కోసం ఇఫ్తార్‌లో వీటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. తర్బూజ, కర్బూజ,బత్తాయి, ద్రాక్ష, సంత్ర,అంగూర్‌లలో దాహం తీర్చే గుణాలు ఉంటాయి. విటామిన్లు పీచు పదార్థాలు ఉంటాయి. అరటిలో విటమిన్ -ఎ, కాల్షియం ఉంటాయని వైద్యులు పేర్కొంటున్నారు.

**ఖర్జూరా ఫలంలో అధిక పోషకాలు...**

ఖర్జూరలో తక్షణ శక్తినిచ్చే పోషకాలు ఉంటాయి. మహ్మద్ ప్రవక్త రంజాన్ ఉపవాస దీక్ష విరమణ సమయంలో వీటినే ఎక్కువగా తీసుకునే వారు. చాలా మంది సున్నత్ (మహ్మద్ ప్రవక్త ఆచారం)లో భాగంగా ముందుగా ఖర్జూర పండ్లతోనే ఉపవాస దీక్షలు విరమిస్తున్నారు. ఆ తర్వాత ఇతర ఫలాలు తింటారు. ఈ క్రమంలో వాటి గిరాకీని తట్టుకునేందుకు రంజాన్ మాసం కంటే ముందు వ్యాపారులు విదేశాల నుండి మేలు రకమైన ఖర్జూరను దిగుబతి చేసుకొని విక్రయిస్తుంటారు. ఇందులో విటమిన్ బి-1, బీ-2, కాల్షియం, మెగ్నేషియం, పొటాషియం ఉంటాయి.

**రోజా విరమణకు ఖర్జూర మేలు : ఎం.డి మహమూద్, కాగజ్‌నగర్**



రోజుకు సుమారు 14 గంటల పాటు అన్న పానియాలు ముట్టకోకుండా కఠిన ఉపవాస దీక్ష ఉంటుంది. మహ్మద్ ప్రవక్త ఖర్జూర పండుతోనే రోజా విరమణ చేసే వారని ఖురాన్‌లో పేర్కొన్నారు. బీ-1,బీ-2, కాల్షియం పోషక విలువలు మెండుగా ఉంటాయి. అందుకే వివిధ దేశాల్లో రోజ విరమణకు ముందుగా ఖర్జూరనే ఉపయోగిస్తున్నారు. విరమణ సమయంలో పండ్లు తీసుకుంటే శక్తితో పాటు శరీరానికి కావాల్సిన నీటిశాతం అందుతుంది.

# పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



**మొదటిపేజి తరువాయి :** పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ ఐపీఎస్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పోలీస్ శాఖలో పనిచేస్తున్న మైనార్టీ పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సుఖ సంతోషాలతో పండుగ జరుపుకునేలా ప్రభుత్వం తరపున పోలీసుల తరపున అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పండగలు మత సామరస్యానికి ప్రతీకలని, చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా పండుగలు జరుపుకోవాలన్నారు. పండుగలను అన్ని మత సామరస్యంగా జరుపుకోవాలని, ఈ సందర్భంగా గురజాడ చెప్పిన మాటలను మతాలన్నీ మాసిపోవును జ్ఞానం ఒక్కటే నిలిచిపోవును అన్నారని గుర్తు చేశారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలని సూచించారు. జిల్లాలోని మైనార్టీలకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు, ఏఎస్పీ(ఏ.ఆర్) భీంరావు, ఆసిఫాబాద్ డీఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పల్గొన్నారు.

# రాంజీగోండు పోరాటాన్ని మరిచిన పాలకులు

**- రాంజీగోండు వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి**

**- తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య**



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
ఆదివాసి పోరాట స్వాతంత్ర సమరయోధుడు మర్సుకోల రాంజీగోండు 163వ వర్ధంతిని నిర్మల్ తుడుందెబ్బకమిటి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఎల్లపెల్లి రోడ్డు సమీపంలో రాంజీగోండు స్థూపానికి ఆదివాసి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య, నాయకులు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే గొప్ప పోరాటం రాంజీగోండు పోరాటం అని, ఆయన పోరాటాన్ని నేటి పాలకులు మరిచిపోయారన్నారు. రాంజీగోండు పోరాటాన్ని, వర్ధంతిని పాలకులు అధికారికంగా నిర్వహించాలన్నారు. 1857 సిపాయిల తిరుగుబాటు మొదలు అవకముందే నిర్మల్ కొండల్లో నడిచిన పోరాటం రాంజీగోండుది అని అన్నారు. బ్రిటిష్ నైజాంతో జరిగిన హోరాహోరీ పోరాటంలో ఏప్రిల్ 9న రాంజీగోండుతో సహా 1000 మందిని నిర్మల్ ప్రాంతంలోనఇ ఎల్లపెల్లి వెళ్లే దారిలో చెరువుకట్ట వద్ద ఊడల మర్రికి ఉరితీసిన ఘన చరిత్ర నేడు స్వాతంత్ర పోరాటంలో ఎక్కలేదని అన్నారు. స్వాతంత్ర పోరాట చరిత్రలో పనికి రాని వారి చరిత్ర రాయబడిందని, రక్తం ఏరులై పారిన ఆదివాసుల చరిత్రని నిర్మించకపోవడం ఈ దేశంలో ఆదివాసిలపై అణచివేత దోరణికి నిదర్శనమన్నారు. 1000 మంది గోండుల ఉరికొయ్యల ఆర్తనాదాలను ఈ ప్రభుత్వాలు నేటికి గుర్తించకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. అందేకే భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రాంజీగోండు చరిత్రని బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేసి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు. రాంజీగోండు విగ్రహాంని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటుచేయాలని, రాంజీగోండు చరిత్రని పాఠ్యపుస్తకంలో చేర్చాలని తెలంగాణ పోరాట గడ్డపై వీరున్ని ఈ దేశ చరిత్రలో నిర్మాణం చేసేలా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్, రాంజీగోండు సేవా సంఘం నాయకులు ముసలి చిన్నయ్య, తుడుందెబ్బ ఉపాధ్యక్షులు తొడసం గోవర్ధన్, సర్పంచ్ సూరపు సాయన్న, ముచ్చింద్ల శంకర్, రమేష్, గంగాధర్, నాగరాజు, సతీష్, మహేష్, నారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పోలింగ్‌బూత్ కార్యకర్తల సమావేశం

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండలం ఆలూర్, చించోలి(బి) గ్రామాలలో ఆదివారం రోజున బీజేపీ పోలింగ్ బూత్ కమిటి కార్యకర్తల సమావేశానికి బిజెపి రాష్ట్ర నాయకులు, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్ హాజరై మాట్లాడారు. సింహం వస్తుంటే గుంటనక్కలు పారిపోయినట్లు ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణ పర్యటనకు ఎప్పుడు వచ్చినా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పారిపోతున్నారని, 11 వేల కోట్ల రూపాయల అభివృద్ధిని తెలంగాణ ప్రజలకు అంకితం చేయడానికి వివిధ పనులను ప్రారంభం చేయడానికి ప్రధానివస్తే ప్రోటోకాల్ పాటించకుండా తెలంగాణకు బిజెపి ఒక్క పైసా ఇవ్వడం లేదని చెబుతున్నారని, అభివృద్ధి కార్యక్రమాలు ప్రధాని వివరిస్తే దాన్నిచూసి ఓర్వలేక రాష్ట్ర మంత్రుల ద్వారా మూకుమ్మడి దాడిచేస్తూ మీడియా, తెలంగాణ ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం టీఆర్ఎస్ పార్టీ ఈ విషయాన్ని ప్రజలు మరిచిపోయే విధంగా సింగరేణి ప్రైవేటీకరణ చేస్తుందని, కార్మికులనఉ పక్కదారి పట్టించడం జరుగుతుంతే కార్మికులు ఎవరూకూడా పట్టించుకోకుండా నిన్న బిఆర్ఎస్ చేసిన ధరణ్నాలో ఒక్క సింగరేణి కారఇ్మకులు కూడా పాల్గొనలేదని, గతంలో రామగుండంలో జరిగిన బహిరంగ సభలో స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ సింగరేణిని ప్రైవేటీకరణ చేయడం లేదు, కార్మికులు కూడా పాల్గొనలేదని, కార్మికులు కష్టపడి ముందుకు వెళ్లాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం, కేంద్రం వాటా 49 శాతం సింగరేణిలో ఉండగా ప్రైవేటీకరణ కేంద్రంగా ఏవిధంగా చేస్తుందని రాష్ట్రమే చేయాలి. ఈ విషయాన్ని గ్రహించిన కార్మికులకు టీఆర్ఎస్ వెంబడి వెళ్లడం లేదని, తెలంగాణకు శనిగా మారిన కల్వకుంట్ల కుటుంబం అవినీతి కుటుంబ పాలనను అంతమొందించడానికి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపుకు తెలంగాణ ప్రజలు స్పందించి బిజెపి ప్రభుత్వాన్ని తీసుకొస్తామని, నిన్న జరిగిన ప్రధానిమోడీ బహిరంగ సభ విజయవంతం కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో వణుకు పుట్టిందని, రాజకీయాల్లో నైతిక విలువలు లేకుండా ప్రధాని అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ అభివృద్ధికి అడ్డుపడుతున్న టీఆర్ఎస్‌ను ప్రజలు ఎంత త్వరగా విముక్తలం కావాలని, ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వానికి ఇవే చివరి ఎన్నికలు కాబోతున్నాయని బిజెపి ప్రభుత్వమే ఏర్పడి డబుల్ ఇంజన్ ద్వారా అభివృద్ధి సాధించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపఇ మండల అధ్యక్షులు కరిపె విలాస్, రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ కుమ్మరి వెంకటేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జీకే చైతన్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఆడె అంబాజీ రాథోడ్, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, లోలం రాజు, గురజాల రాజేష్, దండు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాంజీగోండు వర్ధంతి వేడుకలు



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
రాంజీగోండు వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని చైన్‌గేట్ వద్దగల రాంజీగోండు విగ్రహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రావుల రాంనాథ్ మాట్లాడుతూ ఇప్పటి తెలంగాణ అప్పటి హైదరాబాద్ సంస్థానంగా బ్రిటిష్ నిజాం పాలకులు ఇక్కడి ప్రజలను ఇబ్బందులకు గురిచేసి నానా రకాలుగా హింస్తూ పరిపాలన కొనసాగిస్తున్న సందర్భంలో స్వాతంత్ర పోరాటం కోసం ఆ రోజే ఆదివాసి వీరుడు, రాంజీగోండు నాయకఉలు విరోచితమైన పోరాటం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ వారికి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దేశభక్తిని, జాతీయత భావాలనఉ ప్రజలలో పెంచి స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపిస్తున్న తరుణంలో బ్రిటిష్ నిజాం పాలకులు 1860 ఏప్రిల్ 9న అతన్ని బంధించి నిర్మల్ ప్రాంతంలో ఉన్న మర్రిచెట్టుకు రాంజీగోండును, ఆయన అనుచరులు 1000 మందిని ఉరితీయడం జరిగింది. అప్పటి నఉంచి దాన్ని వెయ్యి ఉరుల మర్రిగా పిలవడం జరుగుతుందని, ఇంత పోరాటం చేసినా ఇప్పటి వరకు అతని చరిత్ర ప్రజలకు తెలుపకపోవడం, జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో లేకపోవడం సిగ్గుచేటని, రాంజీగోండుతోపాటు కొమురం భీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, బిర్సా ముండా, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అనేక మంది తెలంగాణ ప్రాంతంలో పోరాటంచేయడం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర వీరులను పాఠ్యపుస్తకాల్లో చేర్చి నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి వద్ద స్మృతి మందిరం నిర్మాణం చేసి ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న పోడు భూముల సమస్యలు పరిష్కరించి వారికి పట్టాలు ఇవ్వాలని గిరిజన గ్రామాల్లో మంచినీటి సౌకర్యాలు కల్పించి రహదారుల నిర్మాణం చేసి కేవలం బీజేపీ ఉద్యమం వలన రాంజీగోండు కొమురంభీమ్ చరిత్ర బయటకు రావడం జరిగింది. వారిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు ముందుకెళ్లాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తోట సత్యనారాయణ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, నాయకులు అయ్యన్నగారి రాజేంధర్, రాఘవేంద్రచారి, కందుల రవి, కపిల్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## ముధోల్ ప్రయాణ ప్రాంగణంలో తాగునీటి వసతి

*ముధోల్, ప్రభాతవార్త :*



ఆర్టీసీ ఆధ్వర్యంలో భైంసా ఆర్టీసీ డిఎం అమృత ప్రయాణీకుల సౌకర్యార్థం ముధోల్ ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీటి వసతి కొరకు బ్లూ స్టార్ వాటర్ డిస్పెన్సర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటాపూర్ రాజేంధర్, ఆర్టీసీ సిబ్బంది, ఏఎస్ఎం కిషన్, కంట్రోలర్ నారాయణ, వెల్ఫేర్ సభ్యులు అంబాదాస్, వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలు, ప్రయాణీకులు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చల్లని తాగునీటి వసతిని ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. ఈ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈనెల 11వ తేదిన నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ అన్నారు. శనివారం సభా స్థలాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ఈస్టర్‌డే వేడుకలు

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతన గాజుల్ పేట్‌లో గల సీఎస్ఐ చర్చిలో ఆదివారం ఈస్టర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునే వివిధ ప్రాంతాల నుంచి క్రైస్తవులు చర్చికి చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. చర్చి ఫాస్టర్ రెవరెండ్ జార్జ్ క్రిస్టఫర్ దైవ సందేశాన్ని భక్తులకు వినిపించారు. క్రీస్తు సమాధిలో నుంచి లేచి వచ్చిన శుభవేళనే ఈస్టర్ పండుగను జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఏఎస్.భూషణం, ఎస్.జె ప్రేమ్‌సాగర్, కె.దేవదానం, జె.అనీల్, తదితరులు పాల్గొన్నారు.

### నిస్సీ చర్చిలో ఈస్టర్ డే వేడుకలు...

నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిస్సీ చర్చిలో ఈస్టర్ డేను ఆదివారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుడ్ ఫ్రైడే, యేసుక్రీస్తు, శిలువ వేయబడిన తర్వాత ఆదివారం మూడో రోజు పునరుత్తాన పండుగ ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు చర్చికి చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. చర్చి ఫాస్టర్ జయరాజు ఈస్టర్ ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు.

# రామగుండం బిఆర్ఎస్ లో ఎవరిదారి వారిదే..!

పెద్దపల్లి జిల్లా బ్యూరో - ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలోని అధికార బిఆర్ఎస్ పార్టీలో నాయకులు, ఎమ్మెల్యే ఎవరిదారి వారిది అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. రామగుండం ఎమ్మెల్యే కొరుకంటి చందర్ తనదైన శైలిలో ఇప్పటినుండే ప్రచారంలో నిమగ్నమైపోగా మరికొంతమంది బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశించే నాయకులు వారి దారిలో వారు పయనిస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులు ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఫంక్షన్‌హాల్స్‌లో వారి అనుచరులతో సమావేశాలు ఏర్పాటు చేసుకుం టున్నారు. వీరిలో ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకుడు పాతిపెల్లి ఎల్లయ్య వర్గం ఎమ్మెల్యే చందర్‌వర్గంతో సంబంధం లేకుండా వారి అనుచరులతో సమావేశాలు ఏర్పాటు చేసు కుంటున్నారు. పోటీపోటీగా బిఆర్ఎస్ నాయకులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవటంతో కార్యకర్తలు ఎటువెళ్లాలో తెలియక తికమక పడుతున్నారు. వీరి మధ్య చీలికల వ్యవహారం మరోపార్టీకి లాభం చేకూరేలా ఏర్పడింది.

# మసీదు కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం వినతి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం లక్కేపూర్ గ్రామంలోని మసీదు కాంపౌండ్ వాల్, గేట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా చూడాలని ఆదివారం మైనారీ సెల్ నాయకులు ఎమ్మెల్యే శ్రీదర్‌బాబుకు వినతి పత్రం అందించారు. మసీదుకు కాంపౌండ్‌వాల్, గేట్ లేకపోవటంతో ముస్లింలు ఇబ్బందులకు గురవుతున్నారని వారి సమస్య పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి సల్మాన్,చాంద్‌మియా, అంకూస్, రఫీక్, తహేర్, గౌస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని రాకేశ్, అధికార ప్రతినిది రాజు, ఇసంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేను సన్మానించి దళితసంఘం నాయకులుమంథని పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి రూజ10లక్షలు నిదులు కేటాయించటం పట్ల ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును ఆదివారం అంబేద్కర్ సంఘం నాయకుడు నక్క రవి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండ భవననిర్మాణం కోసం తాము చూస్తున్న ఎవరూ నిధులు కేటాయించలేదని తమకు భవననిర్మాణానికి అడిగిన వెంటనే నిధుల కేటాయించిన శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, అదికార ప్రతినిధి ఏలు ్పల రాజు, మంథని రాకేశ్, లైశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు వరం మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్

## -జిల్లా పోస్టల్ ఇన్స్పెక్టర్ మోహన్

రామగిరి, ఏప్రిల్09, ప్రభాతవార్త



భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మాల్ సేవింగ్స్ స్కీమ్ మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ అని పెద్దపల్లి జిల్లా పోస్టల్ ఇన్స్పెక్టర్ మోహన్ ఆదివారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సెంటీనరీకాలనీలోని సబ్ పోస్టల్ కార్యలయంకు వచ్చారు. ఈసందర్భంగా సబ్ నంరేద్రచారీతో కలిసి మాట్లాడారు. భారత ప్రభుత్వం మహిళాల కొరకు ప్రత్యేకంగా ప్రవేశ పెట్టిన పథకం మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ అని అన్నారు. దీనిని మార్చి31 నుంచి అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పథకం ప్రధాన లక్ష్యం మహిళలను చిన్న మొత్తాలల్లో ఆర్థికంగా పెట్టుబడి చేసేలా పోత్సహిచడం ఈ పథకం లక్ష్యమన్నారు. ఈపథకం ద్వారా తెరవబడిన ఖాతా సింగిల్ హోల్డర్ మాత్రమే ఉంటుందన్నారు. పోస్టు ఆఫీస్ లేదా ఆథరైజ్డ్ బ్యాంక్‌లో తెరవచ్చు అన్నారు. ఈ పథకం తక్కువ కాల వ్యవధి డబ్బు డిపాజిట్ చేస్తే ఎక్కువ వడ్డీ అందించడం ఈ పథకం ప్రత్యేకత అన్నారు. ఈసదవకాశంను వినియోగించు కోవాలన్నారు. ఏదైన వివరాలు కావాలంటే సెంటీనరీకాలనీ సబ్ పోస్టాఫిసులో సంప్రదిం చాలన్నారు. ఈకార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు వనం రవీందర్ రావు, తదితరులున్నారు.

# మంథనిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

మంథని - ప్రభాతవార్త



ఈస్టర్ పండుగను పురస్కరించుకుని మంథని పట్టణంలోని సీయోను ప్రార్థనా మందిరంలో ఆదివారం ఘనంగా ఈస్టర్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాస ్టర్ వల్లూరి ప్రభాకర్ క్రీస్తు పునరుద్దానం గురించి వివరిం చారు. యేసుక్రీస్తును శిలువవేసిన మూడవరోజు ఆదివారం సమాధి నుండి లేవటం చారిత్రక ఘట్టమని ఆయన తెలిపారు. పాపక్షమాపణ కోసమే యేసుక్రీస్తు శిలువ మరణం పొందాడన్నారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు యేసుక్రీస్తు అనుసరించిన బోధనలు మానవులందరు అనుసరించదగినవన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు రెవరెండ్ వాసాల జాన్, సంఘం పెద్దలు అంకరి కుమార్, జోసెఫ్, రణవీర్ ప్రసాద్, సదానందం, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్‌కు సర్పంచ్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

మండలంలోని అడవీ శ్రీరాంపూర్ పంచాయతీ 5వ వార్డు సభ్యుడు సోమిడి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ ఆదివారం పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. ఆయన వెంట 12వ వార్డు సభ్యులు భోగం మల్లీశ్వరీ శ్రీనివాస్ ఉన్నారు.

# అనాథలకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిది

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




అనాథలకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిదని 18వ డివిజన్ కార్పొరేటర్ బాదె అంజలీ దేవీ పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని అమ్మపరివార్ అనాథ పిల్లల ఆశ్రమంలో యైటింక్లయిన్‌కాలనీ పాత్రికేయుడు ఆరె శివ కుమార్ సౌజన్య దంపతుల కుమారుడు నవతేజ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి 18వ డివిజన్ కార్పొరేటర్ బాదె అంజలి దేవీ పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఆశ్రమంలోని పిల్లలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండి.ఫయాజ్, పోతుల రాజమల్లు, మల్లెపల్లి సంపత్, బాదె రాము, మంథని అనిల్ కుమార్, గోదారి సందీప్, పెరుక మహేష్ తదితరులున్నారు.

# మహానీయుల విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

మంథని - ప్రభాతవార్త



మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్, మహాత్మాజ్యోతిరావు ఫూలే విగ్రహాలను ఈనెల 11న అవిష్కరించనుండగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడుతూ జడ్పీచైర్మన్ పుట్ట మదు తో అవిష్కరించబడే ఈ మహానీయుల విగ్రహాల అవిష్కరణలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు విజయ్‌కుమార్, తిరుపతి, సాగర్, శేఖర్, నర్సింగ్, సాగర్ తెలిపారు.

# బక్కయ్యను పరామార్శించిన చల్లా నారాయణరెడ్డి

మంథని రూరల్ ,ప్రభాతవార్త



మంథని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పర్శ బక్కయ్య మామ పులి హన్మయ్య ఇటీవల మృతిచెందగా ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పరామార్శించారు. తన చిన్ననాటి మిత్రుడు బక్కయ్య మామ మరణించటం పట్ల ఆయన సంతాపం వెలిబుచ్చారు, ఈ సందర్బంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# రేపు సెంటీనరీకాలని వార సంత వేలంపాట

రామగిరి, ఏప్రిల్09, ప్రభాతవార్త



మండలంలోని పన్నూరు పరిధిలోని సెంటీనరీకాలని వారసంత 2023-2024 సంవత్సరంకు గాను వేలం బహిరంగ వేలంపాటును రేపు మంగళవారం పంచాయితీ కార్యాలయ ఆవరణలో నిర్వహించడం జరుగు తుందని గ్రామ సర్పంచ్ అల్లం పద్మ తదివారం సాయంత్రం తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనే వారు డిపాజిట్ రూ.15వేలను సర్పంచ్/గ్రామ కార్యదర్శ్/ పేరున డిడ్/నగదు గంట ముందు చేల్లించాలన్నారు. మిగిలిన మొత్తంలో 50శాతం మూడు రోజులో చెల్లించాలన్నారు.అలాగే మిగిలి మొత్తం వాయిదాల పద్ధతిలో చెల్లించాలన్నారు. అలాగే సంబంధిత కాంట్రాక్టర్ నియమంబంధలను పాంటిచాలన్నారు. లేనిచో కాంట్రాక్టు రద్దు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈవేలంపాటలో గ్రామస్తులు పాల్గొనడంకు అర్హులని అన్నారు.

# ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

నెల్లికుదురు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండలంలోని వివిద గ్రామాల్లోని క్రైస్తవులు ఈస్టర్ పండుగ వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు క్రిస్టియన్ సహోదరులు మాట్లాడుతూ....ఈస్టర్‌డే అనేది క్రైస్తవ క్యాలేండర్‌లో ముఖ్యమైన రోజుగా,ప్రభువైన యేసుక్రిస్తు పునర్దానమైన ఈ రోజును ఈస్టర్ పండుక నిర్వహించుకుంటామన్నారు. ఈస్టర్ పండుగను పురష్కరించుకుని మండల కేంద్రంలోని బాప్టిస్టు చర్చు, హెబ్రోన్ చర్చు, సిఎస్ఐలతో అన్నధాన కార్యక్రమాలను నిర్వహించారు.

# మార్లవాయిలో రాంజీగోండ్ వర్ధంతి వేడుకలు

జైనూర్, ప్రభాతవార్త :



భారత స్వాతంత్ర ఉద్యమాల్లో ఆదివారం తొలి అమరవీరుడు మర్సుకోల రాంజీ గోండ్ వర్ధంతి వేడుకలను ఆదివారం మార్లవాయి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్థులతో కలిసి నిర్వహించారు. మర్సుకోల రాంజీ గోండ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదిఆరం సంస్కృతి సంప్రదాయబద్ధంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటం అంటేనే గుర్తుకు వచ్చేది 1857లో జరిగిన సిఫాయిల తిరుగుబాటు. ఆ పోరాటంలో అశువులు బాసిన ఆదివాసి వీరులకు స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తింపు లభించలేదు. కనీసం నాటి ఆంగ్లేయులు చరిత్రపుటల్లోను ఈ సంఘటనలను నమోదు చేయలేదు. నిజాం రాజుల పత్వాల్లో శోధిస్తేకాని కనిపించని మరుగున పడిన రాంజీ గోండ్ చరిత్ర. గోండ్ యోధుడు మార్సుకోల రాంజీ గోండ్ నాయకత్వంలో ఆదివాసులు ఆయుధమెత్తి సాధులయ్యారు. బ్రిటీష్ నిజాం కిరంకుశ పాలనకు త్యతిరేకంగా సంగ్రామజ్వాలలు రగిలించారు. మర్రి చెట్టుకు వేయిమంది ఉరిలో స్వేచ్ఛ లక్ష్యంగా,భూమికోసం, విముక్తి కోసం ఆయుధమెత్తి సాధులైన వారి ఆశయాలసాధన కొరకు ప్రతీ ఒక్కరు ముదుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గెడం సీతారామ్, ఆత్రం చందు, కనక తెలంగరావ్, జ్యోతిరామ్, లచ్చు, హైమాన్ డార్స్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# సూపర్ స్టార్ మహేష్‌బాబు ఫ్యాన్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



సినీ హీరో సూపర్ స్టార్ మహేష్‌బాబు ఫ్యాన్స్ నూతన కార్యవర్గ కమిటిని పట్టణంలోని స్థానిక బాలభారతి హైస్కూల్‌లో ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈర్ల సునీల్ కుమార్ హాజరయ్యారై మహేష్ బాబు ఫ్యాన్స్ కుమ్రం భీం జిల్లా ప్రెసిడెంట్‌గా గోగర్ల ఆకాష్, జిల్లా గౌరవ సలహాదారుడిగా కల్వల చైతన్య, జిల్లా కార్యదర్శి, ఆయిళ్ల ప్రేమ్, ఆసిఫాబాద్ తాలూకా ప్రెసిడెంట్ జిల్లపల్లి సాయి, సిర్పూర్ తాలూకా ప్రెసిడెంట్ నిట్టూరి సురేష్, జిల్లా ఆర్గనైజర్‌గా కొరగంటి రమాకాంత్, కార్తిక్, రేకుంట భాను, ఒల్కర్ విజయ్, ఆర్.శ్రావన్, శ్రీనివాస్,వడ్లురి సందీప్, చిట్యాల రవి, వెంకటేష్, కిషోర్,ఎ.శ్రావన్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ ఆకాష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో తాలూకాలోని మండళ్ల కమిటిలను ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తావురి తిరుపతి, గోగర్ల శంకర్, జి. రమేష్, అయిల్ల రాజ్‌కుమార్, జానగం వెంకటేష్ పాల్గొన్నారు.

# ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

## -బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్

తిర్యాని,ప్రభాతవార్త;



ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించు కోవాలని కుమ్రంభీం జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి,ఆలయ ఫౌండేషన్ జిల్లా ఇంచార్జి కోట్నాక విజయ్ కుమార్ కోరారు.ఆదివారం తిర్యాని మండలంలోని వంగిడి మాదరలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృ సాంప్రదాయాలు ఎంతో గొప్పవన్నారు. మారుతున్న సమాజానిక అనుగుణంగా మనం మారుతూనే సంస్కృ సాంప్రదాయాలను మాత్రం పదిలంగా కాపాడుకోవాలన్నారు.ఆయా గ్రామల్లో నెలకొన్న సమస్యలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మందగూడ గ్రామంలో జరిగిన కుమ్రం వారి వివాహవేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి కట్నకానుకలను అందజేశారు.అలాగే ప్రముఖ ఆధ్యాత్మిక గురువు వెడ్మ జయవంత్ మహరాజ్ వద్ద విజయ్‌కుమార్ ఆశీర్వాదాలను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా విజ్ఞాన సాంస్కృతిక మేళా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని బుధవార్‌పేట్‌లో గల శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ఆదివారం రోజు విద్యా, విజ్ఞాన సాంస్కృతిక మేళాను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యాపరిషత్ కన్వీనర్ కడార్ల రవీంధర్ తల్లితండ్రులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు వారి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యలో ఉత్తమ ప్రతిభచూపిన విద్యార్థులకు మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

## - టియూడబ్ల్యూజే(ఐజెయు)

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లాలో జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఐక్యంగా పోరాడి సాధించుకుందామని టీయూడబ్ల్యూజే(ఐజెయు) జిల్లా అధ్యక్షులు కొండూరి రవీంధర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో టీయూడబ్ల్యూజే నాయకులు ఈసందర్భంగా పలు అంశాలపై చర్చించి తీర్మాణం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్ కార్డులను కలెక్టర్ చొరవ తీసుకుని వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు అందరికి ఇళ్ల స్థలాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డిపిఆర్ఓ పై వచ్చిన అభియోగాలను నివృత్తి చేయాలని, మంత్రికి, కలెక్టర్‌కు పలు సమస్యలపై విన్నపించుకోవాలని, దశలవారీగా డిమాండ్ల సాధనకు కృషి చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, రాజశేఖర్, వేణుగోపాల్, కోశాధికారి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శులు హన్మాండ్లు, తర్లపాడు శేఖర్, మహేష్, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముధోల్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మండల కేంద్రంలోని డీలక్స్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం రోజు భారత రాష్ట్ర సమితి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షులు అఫ్రోజ్‌ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి, ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్ హాజరవుతున్నట్లు వెల్లడించారు. కావున సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# ఈనెల 11న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

ఈనెల 11న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కోట్నాక విజయ్,సట్ల శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే వారు 16 నుండి 20 సంవత్సరాల లోపు ఉన్న క్రీడాకారులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈనెల 15,16 తేదీల్లో జవహార్‌లాల్ స్టేడియం హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 8 గంటలకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ యందు రిపోర్ట్ చేయాలని వారు తెలిపారు. సమాచారం కోస 8008090626లో సంప్రదించాలని కోరారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీ కృష్ణుడి పూజలు

కౌటాల,ప్రభాతవార్త :



మండలంలోని తలోడి గ్రామ పంచాయతీలోని శ్రీ కృష్ణుడి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించాఉ. గత నాలుగు రోజులుగా జెండాలను ఊరేగింపు చేసి, గంగా జలంతో శుద్ధి చేసిన అనంతరం ఆదివారం ఆలయంలో అభిషేకం, అగ్ని గుండాల ప్రవేశం, జెండాల నిలుపు, బలి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌటాల భీమన్న దేవాలయం ప్రధాన అర్చకుడు టేకం పోచయ్య, పెద్దల మహేష్, శంకర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగ్గురిపై తేనెటీగల దాడి

సిర్పూర్(టి), ప్రభాతవార్త :

సిర్పూర్ (టి) మండలంలోని కంచరపేట గ్రామంలో తేనెటీగలు ముగ్గురిపై దాడి చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు వారిని హుటాహుటిన చికిత్స నిమిత్తం సిర్పూర్ సామాజిక ఆసుపత్రికి తరలించగా వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు హాస్పిటల్‌కి తరలించమని తెలిపారు. దాడికి గురైన వారు కొండగోని రమా, తిరుపతి, భీమన్న ఉన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :



విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కర్ణగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో పాల్గొని మాట్లాడారు. అఖిలభారత పెన్షన్ దారులు ఫెడరేషన్, తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర యూనిట్‌తో పాటు పెన్షన్ దారుల సంయుక్త కార్యచరణ సమితి హైదరాబాద్ ఆదేశాల మేరకు ఈనెల 10న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో విశ్రాంతి ఉద్యోగులు, పెన్షనర్లు అధిక సంఖ్యలో కలెక్టరేట్‌కు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు కార్యదర్శి సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి నర్సవ్వ అనారోగ్యం కారణంగా మృతి చెందగా ఆయన కుటుంబానికి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో స్థానిక వార్డు సభ్యురాలు పడాల మానస కాశన్న రూ.10వేల ఆర్థిక సాయంను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుగ్లావత్ భూమి రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఈస్టర్ పండుగ వేడుకలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండల కేంద్రంతో పాటు డబ్బా, వర్షకొండ, వేములకుర్తి, యామాపూర్, తిమ్మాపూర్ తండా, గోధూర్ గ్రామాల్లో ఈస్టర్ శిలువ పండుగ వేడుకలను ఆదివారం క్రైస్తవ భక్తులు ఘనంగా జరుపుకున్నారు. చర్చిలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు దైవ సందేశాన్ని అందించారు. ఆదివారం తెల్లవారుజామున ఈస్టర్ గుడ్డును ఎంపిటిసి శాంతి జీవన్‌లు సొంతం చేసుకున్నారు. డబ్బా గ్రామంలో నిర్వహించిన ఈస్టర్ పండుగ వేడుకలను ఎంపిపి జాజాల భీమేశ్వరి, జడ్పిటిసి కుటుంబం భారతి, సర్పంచ్ లింగంపల్లి గంగాధర్‌లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు బలిపీఠం, గిద్యోను, జోసెఫ్, రాజు, డబ్బా



ఉపసర్పంచ్ కోటి దేవరెడ్డి, విడిసి చైర్మెన్లు మహేంధర్, చిన్నరెడ్డి, గంగాధర్, శ్రీధర్, క్రైస్తవులు దేశెట్టి జీవన్, డా.శ్రీధర్, పురుషోత్తం, కర్ణాకర్, యేసురత్నం, సోలోమాన్ రాజ్, మేరీ, సౌభాగ్యమ్మ, దయమని, రూతు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన కరపత్రాల పంపిణీ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఈనెల 12న మండలంలోని తిమ్మాపూర్ తండాలో ప్రపంచ మేధావి భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు సంబంధించిన ఆహ్వాన కరపత్రంను అంబేద్కర్ సంఘ నాయకులు మండలం లోని అన్ని గ్రామాలకు వెళ్ళి ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచ్, ఎంపిటిసి, ముఖ్య నాయకులను సంఘ సభ్యులను కలిసి ఆదివారం అందజేశారు. అలాగే జర్నలిస్టులకు, పలువురు ప్రముఖులకు కరపత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### -కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం ప్రజా సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు విగ్రహాన్ని పట్టణంలోని ప్రధాన ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కాం గ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి కోరుట్ల నియోజకవర్గంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడానికి ముందుకు వచ్చిన ప్రజా నాయకుడు మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు అని కొనియాడారు. ఒక డైనమిక్ లీడర్‌గా, సుప్రీం కోర్టు న్యాయవాదిగా స్థానిక ప్రజలకు అనేక సేవలను అందించారాని గుర్తుకు చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికి వాటిని పరిష్కరించడానికి తనదైన శైలిలో పనిచేసే ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు సేవలు చిరస్మరణీయమని తెలిపారు. డైనమిక్ లీడర్‌గా పేరు సంపాదించిన మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తా మన్నారు. ఆయన ఆకస్మిక మృతి కాంగ్రెస్‌కు తీరని లోటని రాజకీయాల్లోకి వస్తున్న తమ లాంటి యువతకు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారాని గుర్తుకు చేశారు. పట్టణంలో ఆయన జ్ఞాపకార్థం ఒక విగ్రహాన్ని ఏర్పాటు చసి పాలకులు సహకరించాలని కోరారు.



## కొమొరెడ్డి రాములుకి ఘన నివాళులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని గుండంపల్లి గ్రామంలో మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు చిత్రపటానికి కాంగ్రెస్ గ్రామశాఖ ఆద్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఆదివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కొమొరెడ్డి రాములు చేసిన సేవలు మరువ లేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నాసం రాజా తిరుపతి, లక్ష్మారెడ్డి, అంతడుపుల నర్సయ్యా, మార్గం బుచ్చిరెడ్డి, లక్ష్మినారాయ, సురేష్, మధు, క్రాంతి, నవీన్, మేకల శ్రీను, విజయ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ సంబంధిత కరపత్రాలు ఆవిష్కరణ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఈనెల 12న తిమ్మాపూర్ తండాలో ప్రపంచ మేధావి భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు సంబంధించిన కరపత్రంను మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకుడు ఎర్ర రమేష్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇట్టి విగ్రహావిష్కరణకు మల్లాపూర్ మండలం నుండి వందలాదిగా అంబేద్కర్ వాదులు, సమతావాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలుక కమాలాకర్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, బొడ ప్రశాంత్, చిట్యాల నవకాంత్, బాలరాజ్, మేకల సతీష్, జంగం దినేష్, దళితరాజు, మోతె రమేష్, కడకుంట్ల వినయ్, సాహు, మామిడి చిన్నగంగనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొమొరెడ్డి రాములు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కొప్పుల

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ఇటీవల మృతి చెందగా ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ శ్రేణులు, ఆధికారులు, తదితరులున్నారు.

**పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు....**

మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ఇటీవల మృతి చెందగా ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే తనయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ ఆదివారం పరామర్శించారు.అలాగే ఎంపిపి మారు సాయిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, గంగాధర్, బిఆర్ఎస్ శ్రేణులు కూడా పరామర్శించి తమ ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.

## నిరుపేద విద్యార్థికి విద్య ఫౌండేషన్ ఆర్థిక సహాయం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన మ్యాకల ప్రవళిక బి ఫార్మసి మొదటి సంవత్సరం చదువుతున్న అమ్మాయి సహాయాన్ని కోరగా, ఈ అమ్మాయికి తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయినందున తాత నానమ్మవద్దే ఉండడంతో, పదవ తరగతి వరకు కస్తూర్బా స్కూల్‌లో 10/10 జిపిఎ సాధించింది. ఇంటర్మీడియట్ లో 920 మార్కులు, ఎంసెట్‌లో పదివేల లోపు ర్యాంకుతో బి ఫార్మసి లో ఫ్రీ సీటు వచ్చింది. కాని హాస్టల్ ఫీజు కట్టలేని పరిస్థితులో ఉండడంతో సహయం కొరకై విద్య ఫౌండేషన్‌ను సంప్రదించగా ఫౌండేషన్ సభ్యులు వారి ఇంటికి వెళ్లి విచారించి ఆర్థిక సహయం చేయడానికి హామీ ఇచ్చారు. దాతల సహాకారంతో 35502 రూపాయలను సేకరించి వారికి అందజేశారు. విద్య ఫౌండేషన్ చైర్మెన్ పచ్చునూరి తిరుపతి, నాయకులు మచ్చ రమేష్, రామకృష్ణ ఫౌండేషన్ సభ్యులు మామిడి రాజేష్ పవార్, పైడా మహేష్, కటుకం నారాయణ, తాటిపెల్లి శివ, మహేశుని మల్లేశం, సామల వెంకటేష్, బొద్దుల వెంకటేశం, తాటిపెల్లి సందీప్, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి మండల ఎన్ఎస్‌యూఐ ఆద్వర్యంలో 53వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ మండల అద్యక్షులు నల్లాల అఖిల్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, అఖిల్, రంజిత్, కళ్యాణ్, సంపత్, కిట్టు, మహేష్, అభి, లక్ష్మణ్, పవన్, తదితరులు పాల్గోన్నారు.

## వర్తక సంఘం అద్యక్షులుగా అయిత మహేష్

జమ్మికుంట ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలో ఆదివారం జరిగిన వర్తక సంఘం ఎన్నికలు ఉత్కంఠ బరితంగా కొనసాగాయి. 13 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత జరిగిన ఎన్నికలు కావడంతో వైశ్య కులస్తులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వైశ్యుల ఓట్లు మొత్తం 89 ఉండగా, 81 ఓట్లు పోలు అయ్యాయి. అద్యక్ష పోటీలో అయిత మహేష్, కొండ్లపాపయ్య ఉన్నారు. అయిత మహేష్ (కుర్చీ గుర్తు) కు 42 ఓట్లు రాగా కొండ పాపయ్య (ఫ్యాన్ గుర్తు)కు 38 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లనిదిగా గుర్తించారు. అంతకుముందు ప్రధానకార్యదర్శిగారావికంటిరాజు, కోశాదికారిగా గంగిసెట్టి శివశంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా నూతనంగా వర్తక సంఘం అద్యక్షునిగా ఎన్నికైన అయిత మహేష్ మాట్లాడుతూ వర్తక సంఘం



అభివృద్దికి తనవంతు కృషి చేస్తానని ఎల్లప్పుడు వర్తక సంఘం సభ్యుల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటానని తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఎన్నికకు సహాయసహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# హైకోర్టు తీర్పు ప్రకారం నియామకాలు చేపట్టాలి

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అది శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో 2008 డిఎస్సి నోటిఫికేషన్‌లో సెలక్ట్ అయిన వారిని హైకోర్టు తీర్పు ప్రకారం నియామాకాలు వెంటనే చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్ల అధ్యక్షుడు అది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అదివారం ఆర్‌డివో కార్యాలయం ఎదుట డిఎస్సి మెరిట్ అభ్యర్ధులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని వేడుకోలు డిఎస్సి సాధన సమితి నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అదిశ్రీనివాస్ సంఘీబావం తెలిపారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగ భర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర అభ్యర్ధులు బదిలో తెలంగాణ అభ్యర్ధులు ధర్నాలో ఉండడం జరిగిందన్నారు. సిఎం కేసిఆర్ ఇచ్చిన హామి నిలబెట్టుకోవలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిరుద్యోగుల గర్జనలో మీ సమస్యను ప్రభుత్వం తెలిసే విధంగా పోరాడుతుం అని అన్నారు. దీక్షకు వివిధ ఉపాద్యయి సంఘ నాయకుల సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగుల సత్యనా



రయణ, సూర దేవరాజ్, చోప్పదండి ప్రకాష్, డిఎస్సి అభ్యర్ధులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 4,500 కోట్లతో వేములవాడ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది

**- వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు**

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ నియోజకవర్గం 4,500 కోట్లతో అభివృద్ది చెందుతుందని వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక లక్షా 6 వేల తలసరి ఆదాయం ఉంటే అది ఇప్పుడు మూడు లక్షల తలసరి ఆదాయంగా పెరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎల్లంపల్లి గోదావరి జలాలతో లక్ష ఎకరాలకు నీరు అందిస్తున్నామని తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా మూలవాగు జీవనదిగా మారుతుందని చెప్పామని ఆ కల త్వరలో తీరబోతుందన్నారు. 670 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని 62,186 మంది రైతులకు రైతుబంధు ఇచ్చామన్నారు. నియోజకవర్గంలో వలసలు తగ్గిపోయి వ్యవసాయం చేసుకుంటున్నారని చెప్పారు. ముంపు గ్రామాల త్యాగాల ఫలితంగానే మిడ్ మానేరు ప్రాజెక్టు ఏర్పడిందన్నారు. 600 కోట్లతో ఆర్‌ఆర్‌ఆర్బీ రోడ్లు పూర్తయ్యాయని తెలిపారు. 58,218 మందికి 852 కోట్లతో పెన్షన్లు చెల్లిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరి తలసరి ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. 6,218 మందికి కళ్యాణలక్ష్మి ద్వారా 70 కోట్ల చెక్కులను అందించామన్నారు. కల్యాణలక్ష్మి ద్వారా బాల్య వివాహాలు తగ్గిపోయాయని తెలిపారు. ఆహార భద్రత విషయంలో రెండు లక్షల మందికి రేషన్ ఇస్తున్నామన్నారు. ఇప్పటికే 14 చెక్‌డ్యాంల నిర్మాణం పూర్తి చేశామన్నారు. త్వరలో గుడి చెరువు సుందరీకరణ జరుగుతుందన్నారు. 110 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో దళితబంధు స్కీం ఇస్తున్నామని చెప్పారు. మహిళా గ్రూపులకి 46 కోట్ల రూపాయలు ఇస్తున్నామని అన్నారు. పట్టణంలో కోట్ల రూపాయలతో పారదర్శకంగా అభివృద్ది జరిగిందన్నారు. రాష్ట్రంలోనే వేములవాడ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందివ్వడంలో ముందజంలో ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, జడ్పీటీసీలు జిల్లా పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య,

# నిన్న కూలీలు... నేడు పౌల్ట్రీ ఫార్మ్ యజమానులు

**- గండిలచ్చపేటలో దళితబంధుతో మారిన తండ్రీకొడుకల బతుకు చిత్రం**

**-నేడు ప్రారంభించనున్న మంత్రి కేటిఆర్**

తంగళపల్లి, ప్రభాతవార్త :

తమ అభివృద్దిని తామే నిర్వహించుకునే దిశగా చైతన్యమై, ఉత్పత్తిలో భాగస్వాములై నాడే దళితుల సాధికారతకు నిజమైన అర్థం లభిస్తుందన్న ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు శతాబ్దాలుగా చీకటి అలుముకున్న పేద దళిత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా



తంగళపల్లి మండలం గండిలచ్చపేటలో గ్రామంలో దళితబంధు పథకంలో భాగంగా సంతృప్తస్థాయిలో 34 కుటుంబాలకు దళితబంధు పథకం కింద రైస్ డిపో, గొర్రెల యూనిట్లు, లేడీస్ ఎంపోరియం, ఆటో మొబైల్, సెంట్రిక్ తదితర యూనిట్లను మంజూరు చేయగా గ్రౌండిగ్ కూడా పూర్తయింది. ఇదే గ్రామంలో చెదల దుర్గయ్య, చెదల సుమన్‌లు తండ్రీ కొడుకులు. కొడుకుకు పెళ్లవడంతో తన భార్య, పిల్లలతో కలిసి వేరుగా ఉంటున్నాడు. ఇద్దరు దళితబంధు పథకం వర్తించడంతో ఉమ్మడిగా పౌల్ట్రీ ఫార్మ్ పెట్టుకున్నారు. ఒకప్పుడు కూలీనాలి చేసుకుని జీవనం సాగించే దుర్గయ్య, సుమన్‌లు దళితబంధుతో పౌల్ట్రీ ఫార్మ్ యజమానులుగా మారారు. దళితబంధుతో మా బ్రతుకు చిత్రం మారిందని సంబురపడుతున్నారు దుర్గయ్య, సుమన్‌లు. సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# 'వార్త' కథనానికి స్పందన

**- బండపల్లికి చేరిన గోదావరి జలాలు**

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి ఎట్టకేలకు గోదావరి జలాలు చేరాయి. మల్యాల పంప్‌హౌస్‌కు పదిరోజుల క్రితం గోదావరి జలాలు చేరగా అక్కడి నుండి జోగాపూర్ కు వచ్చే కాలువ పూడిక మట్టితో కూరుకుపోవడంతో నీటి ప్రవాహం ఆగిపోయింది. దీంతో బండపల్లి చెరువులోకి నీళ్లు రావడం నిలిచిపోయాయి. దీంతో రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోతున్నాయని ఈ నెల మూడవ తేదీన వార్త కరీంనగర్ ఎడిషనల్‌లో కాలువ ఇలా... నీరు పారేదెలా అనే వార్త కథనం ప్రచురణ కాగా స్పందించి నీటిపారుదలశాఖ అధికారులు ప్రజా ప్రతినిధుల సహకారంతో కూరుకుపోయిన మట్టిని జెసిబితో తొలగించడంతో బండపల్లి ఊర చెరువులోకి నీళ్లు వచ్చాయి. బండపల్లి ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి నీటిపారుదలశాఖ ఈఈ సంతు ప్రకాష్ సహకారంతో జెసిబిని ఏర్పాటు చేసి మట్టిని తొలగించారు. దీంతో సమస్య తొలగిపోయి నీటి ప్రవాహం కొనసాగింది. రైతులు వారం రోజుల నుండి నీళ్ల కోసం ఎదురుచూస్తుండగా ఏ ఒక్కరూ పట్టించుకోకపోవడంతో చివరకు బండపల్లి ఎంపిటిసి దగ్గరుండి నీళ్లు వచ్చేందుకు కృషిచేశాడు. వారం రోజుల ముందు నీళ్లు ఇస్తే రైతులకు మరింత ప్రయోజనం కలిగేదని రైతులు చర్చించుకుంటున్నారు.



# బహిరంగ సభలో పాల్గొన్న మండల సీపీఐ నాయకులు

తంగళపల్లి, ప్రభాతవార్త :

హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన సిపిఐ సిపిఎం బహిరంగ సభలో తంగళపల్లి ప్రతినిధి సిపిఐ బృందం నాయకులు పాల్గొన్నారు. సిపిఐ మండల కార్యదర్శి మచ్చకట్ల రమేష్, జిల్లా వ్యవసాయక కార్యదర్శి సిపిఐ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు సోమ నాగరాజు, వేముల రాములు, వడ్డేపల్లి లక్ష్మణ్, సిపిఐ సీనియర్ నాయకులు మంత్రి చంద్రన్న, నర్మెట దేవరాజు, రాదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాంబారి రాజేష్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాంబారి రాజేష్ నియమితులయ్యారు. యైటింక్ల యిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం ఫైవ్ మెన్ కమిటీ నిర్ణయం మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాంబారి రాజేష్‌ను నియమించినట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుండేటి ప్రభాకర్, దేవనపల్లి చక్రపాణిలు ఆదివారం నాడు తెలిపారు. ఈ సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తన నియామకానికి సహకరించిన పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుండేటి ప్రభాకర్, దేవనపల్లి చక్రపాణి, ఫైవ్‌మెన్ కమిటీ సభ్యులకు, పద్మశాలీ కుల బాంధవులకు సాంబారి రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం నాయకుల సహకారంతో యైటింక్లయిన్‌కాలనీ పద్మ శాలీ సంఘం అభివృద్ధి, భవన నిర్మాణం కోసం, కుల బాంధవుల సంక్షేమం కోసం పాటు పడుతానని ఈ సందర్భంగా సాంబారి రాజేష్ వెల్లడించారు. కాగా యైటింక్లయిన్‌కాలనీ పద్మ శాలి సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాంబారి రాపేష్ నియామకం పట్ల కాలనీ పద్వశాలీ సంఘం నాయకులు, కుల బాంధవులు సాంబారి రాజేష్‌కు అభినందనలు తెలిపారు.

# ఉచిత వైద్య శిభిరం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని శివనగర్ శివాలయంలో ఉచిత వైద్య శిబిరంను మున్సిపల్



చైర్‌పర్సన్ జిందం టిపిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడూరి ప్రవిణ్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా వైద్యశిభిరాలు నిర్వహించి పేదవారికి వైద్య సేవలు అందించాలని అన్నారు. కార్మిక క్షేత్రం, వస్త్ర పరిశ్రమ, కార్మికులు, బీడి కార్మికులు ఉచిత వైద్యం అందించడం సంతోషకరం అని అన్నారు. ఉచిత వైద్య సేవలు అందించే ఆకిర ఆసుపత్రిని వారికి అబినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, దీలిప్, లక్ష్మిరెడ్డి, చౌటు జలెందర్, కొండ ఎల్లయ్య, నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడి చిత్ర పటానికి పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని మోడి చిత్రపటానికి బిజేపి పట్టణ కమిటి అధ్వర్యంలో అదివారం పాల భిషేకం నిర్వహించారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రానికి 11వేల 360 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిం దన్నా రు. బిఆర్ఎస్ నాయకులు ప్రధాని మోడి చిత్రపటానికి దహనం చేసినందుకు బిజేపి అధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, మాజి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడెపు రవీందర్, ప్రధాన కార్యదర్శి కైలాస్, నరేష్, కౌన్సిలర్ బొల్గం నాగరాజు, కమలాకర్, గాజుల సదానందం, శ్రీనివాస్, శ్రీహరి, రాంప్రసాద్, నవీన్, అనిల్‌గౌడ్, సాయిరాం, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తి తీర్చండి..!

-అడుగంటిన భూగర్భజలాలు
-నీరు లేక పశువులు విల.. విల..

బోథ్, ప్రభాతవార్త:

**మొదటిపేజీ తరువాయి :** గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ముందుగానే పలు గ్రామాలలో చెరువులు, బావులు, కాల్వలు అడుగంటిపోయాయి. ప్రతి సంవత్సరం మే ఆఖరి వరకు ఎక్కడ నీటి కొరత ఏర్పడలేదు. ఇప్పుడు కాస్త ముందుగానే నీటి కొరత ఏర్పడనుంది. మండలంలోని కనుగుట్ట గ్రామానికి ఆనుకొని పెద్దవాగు ప్రవహిస్తోంది. వేసవిలో కూడా నిండుగా కనిపించే వాగు నీరు లేక వెలవెలబోతుంది. దీనికి కారణం వాగు చుట్టూ పక్క సుమారు రెండు వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. ప్రతి పంటకు అవసరమయ్యే నీరు వాగు నుంచే పారించడం జరుగుతుంది. దీంతో వాగు కాల్వలోనూనీరు లేక పంట పొలాల్లో వేయించిన బోరులతో సహా నీరు లేక నీటి కొరత ఏర్పడుతుంది. గత ఏడాదితో పోలిస్తే ఈసంవత్సరం



ముందుగానే వచ్చేసింది. మే నెల వచ్చేసరికి చుక్క నీరు దొరకడానికే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మనుషుల సంగతి ఇలా ఉంటే నోరు లేని మూగ జీవుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడున్న మనుషులతో సహా పశు సంద్రత కూడా ఎక్కువే. మండుటేండలో ఆహారం కోసం తిరుగుతూ నీటి కోసం వెతుకుతూ ముందుకు సాగుతాయి. సమయానికి నీరు లేక సొమ్మసిల్లి పడిపోయి ప్రాణాలు కోల్పోయే పరిస్థితు లున్నాయి. రైతులు ప్రతి సంవత్సరం వేసే పంటల కంటే ఈ సంవత్సరం ఎక్కువ భూములల్లో పంటలు సాగు చేస్తుండడంతో పొలాల్లో బిగించిన మోటార్లలో నీటి సాంద్రత తగ్గింది. దీంతో ఏ వాగులో ఎక్కడ చూసినా విద్యుత్ మోటార్‌లే కనిపిస్తాయి. పొరపాటున



ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి ఉండి ఉంటే షాక్ తగిలి మృతి చెందాల్సిందే. ఇలాంటి పొరపాట్లు మున్ముందు జరకుండా ఉండాలనే సంబంధిత అధికారులు దీనిని దృష్టిలో ఉంచుకోవాలి.

# గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలి

-మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ ఇంచార్జ్ నారదాసు లక్ష్మణరావు
-నస్పూర్‌లో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నస్పూర్, ప్రభాతవార్త

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణులు ఐకమత్యంగా పనిచేయాలని మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు పిలుపునిచ్చారు. ఆదివారం నస్పూర్ పట్టణంలో లక్ష్మీగార్డెన్స్‌లో జరిగిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని బిఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలన్నారు. మంచిర్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి నడిపెల్లి దివాకర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కెసిఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రామాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది, బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలన్నారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.

**కార్యకర్తలకు అన్నివేళల అండగా ఉంటాం**
**-మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటామని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు భరోసా కల్పించారు. ఆదివారం నస్పూర్ పట్టణంలోని జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంచిర్యాలలో గులాబి జెండా రెపరెపలాడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని అన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణకు ముఖ్యమంత్రి కేసిఆర్ దృఢసంకల్పంతో ఉన్నారని అన్నారు. మంచి ర్యాలలో అసాంఘిక శక్తులకు స్థానం లేద న్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, తెంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, నస్పూర్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్మ ఫౌండేషన్ (ట్రస్ట్) ఆధ్వర్యంలో 30వేల విలువ గల 25 దప్పుల పంపిణీ

లక్షెట్టిపేట రూరల్, ప్రభాతవార్త

లక్షెట్టిపేట వర్మ ఫౌండేషన్ (ట్రస్ట్) ఆధ్వర్యంలో లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలోని నిరుపేద దళిత కుటుంబాలకు 30వేల విలువ గల 25 దప్పులను పంపిణీ, ఆదివారం ఈ సందర్భంగా వర్మ పౌండేషన్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ వర్మ పౌండేషన్(ట్రస్ట్) ఆధ్వర్యంలో లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలోని నిరుపేద దళిత కుటుంబాలకు 30 వేల విలువ గల 25 దప్పులను అందజేశారు. నేను 2009 నుండి ఈ చిన్న కార్యాక్రమాలు చేయడం మొదలు పెట్టాను నేను సంపాదించిన దాంట్లో నుండి కొంత వర్మ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబాలకు ఉపయోగపడే వస్తువులు మాత్రమే ఇస్తాను ఎందుకంటే వారి కుటుంబాలకు



ఉపయోగపడే కార్యక్రమాలు మాత్రమే చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ తిప్పని లింగయ్య, యువ నాయకుడు అంకతి గంగాధర్, మిత్రులు పయ్యల చిన్నయ్య, ఎత్తపు తిరుపతి, మెరుగు సత్తన్న, పెండ్యాల రాజేశం, అంకతి కిషన్, గూడ భీమయ్య, బుద్దె భూమన్న, శనిగారపు వెంకటేష్, అన్నం శ్రీను, బండి రాయలింగు, శంకరి మల్లేష్, సుద్దపల్లి వేణుగోపాల్, సింగతి మనోజ్, నవీన్, అంబేద్కర్ సంఘం వారు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ నిర్మాణానికి 5గుంటల భూ విరాళం

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త



దండేపల్లి మండలంలిని కొరివి చల్మ గ్రామంలోని శివాలయం నిర్మాణానికి గ్రామ వాస్తవ్యులైన కే.శే. కారుకూరి పెద్ద రాజయ్య కుమారులైన కారుకూరి తిరుపతి, కారుకూరి సురేందర్(న్యాయవ్యాది), కారుకూరి భూమన్నాలు ఆలయ నిర్మాణం కోసం 5 గుంటల భూమిని విరాళంగా ఇచ్చారు. అలాగే ఆలయంలో డాక్టర్ శ్రీనివాసన శర్మ ఆధ్వర్యంలో బోర్ వేయించారు. శివాలయం కోసం భూమి విరాళంగా ఇచ్చిన భూ ధాతలను గ్రామస్తులు అభినందించారు.

## లక్షెట్టిపేటలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

లక్షెట్టి పేట, ప్రభాతవార్త



పట్టణంలోని ఈస్టర్ వేడుకలను క్రైస్తవ మతస్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామున లేచి యేసుక్రీస్తు ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించి కొవ్వొత్తులను వెలిగించారు. ఈ సందర్భంగా బేతేలు ద ర్శన ప్రార్ధన మందిరం బిషప్ డి. రత్నయ్య మాట్లాడుతూ లోక రక్షకుడు క్రీస్తు సమస్త మానవాళి పాపపరిహారర్థం తన రక్తం పునరు త్థామదయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ పాల్ కమల్, రోడె పాల్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి పోచమ్మను దర్శించుకున్న నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :



**మొదటిపేజీ తరువాయి :** నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలో ప్రసిద్దిచెందిన అడెల్లి శ్రీ మహాపోచమ్మ అమ్మవారిని ఆదివారం రోజు నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు డీఎస్పీకి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పూజారులు శ్రీనివాస్‌శర్మ వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమణరావు, డైరెక్టర్ దేవాయి పురుషోత్తంరావు తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ నియోజకవర్గంలో పనిచేస్తున్న వివోఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం భైంసా పట్టణంలో ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డికి వివోఏల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలన్నారు. రూ.10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ నుంచి ఐడి కార్డులు ఇవ్వాలని కోరారు. వేతనాలు ఖాతాల్లో వేయాలని, సంఘం సభ్యులకు రూ.5 లక్షల భీమా కల్పించాలని, అభయహస్తం, భీమా డబ్బులు, రుణాల వడ్డీలు వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.

## టైగర్ ఆలె నరేంద్ర 9వ వర్ధంతి

కాగజ్‌నగర్‌న, ప్రభాతవార్త :

కార్మిక నాయకులు టైగర్ ఆలె నరేంద్ర 9వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సిర్పూర్ నియోజకవర్గ భాజపా నాయకులు పాల్వాయి హరీష్‌బాబు ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా వారి కుమారులు రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆలె భాస్కర్‌ని మర్యాదపూర్వకంగా కలిసినట్లు పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

## మిత్రుని కుటుంబానికి చేయూత

నస్పూర్, ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నస్పూర్ పట్టణంలోని ఆర్కే 5 కాలనికి చెందిన బందెల రాజేందర్ కుటుంబ సభ్యులకు ఆదివారం సిసిసి సింగరేణి ఉన్నత పాఠశాల 1996-97 పదవ తరగతి బ్యాచ్ మృతుని మిత్రులు 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కటుకూరి సతీష్ కుమార్, మద్దె చేరాలు యాదవ్, పాదం నర్సయ్య, బి.స్వామి, రమేషన, మురళీకృష్ణ, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.